20-10-2023 ప్రాత:మురళి ఓంశాంతి "బాప్ దాదా" మధువనం

"మధురమైన పిల్లలూ - దేహ సహితంగా సర్వస్వమునూ మరచి ఒక్క తండ్రినే స్మృతి చేయండి, అప్పుడు స్వంత పిల్లలు అని అంటారు, ఈ పాత ప్రపంచము నుండి ఇప్పుడు మీ బుద్ధి తొలగిపోవాలి"

ప్రశ్న:- తండ్రి జ్ఞానము ఏ పిల్లల బుద్ధిలో సహజముగానే కూర్చుంటుంది?

జవాబు:- పేద పిల్లలు ఎవరైతే ఉన్నారో, ఎవరి మోహమైతే తొలగిపోయిందో మరియు ఎవరి బుద్ధి అయితే విశాలముగా ఉందో, వారి బుద్ధిలో మొత్తం జ్ఞానమంతా సహజముగా కూర్చుంటుంది. ఇకపోతే ఎవరి బుద్ధిలోనైతే - నా ధనము, నా పతి... అని ఉంటుందో, వారు జ్ఞానాన్ని ధారణ చేసి ఉన్నత పదవిని పొందలేరు. తండ్రికి చెందినవారిగా అయిన తర్వాత కూడా లౌకిక సంబంధాలను గుర్తుచేసుకోవడం అంటే అది పరిపక్వమైన నిశ్చితార్థము కాదు, అటువంటివారిని సవతి పిల్లలు అని అంటారు.

పాట:- నీ దారిలోనే మరణించాలి... (మర్నా తేరీ గలీ మే...)

ఓం శాంతి. మధురాతి-మధురమైన పిల్లలు పాట అర్థాన్ని తమకు తామే అర్థం చేసుకొని ఉంటారు. ఇప్పుడు జీవిస్తూనే వచ్చి తండ్రికి చెందినవారిగా అవ్వాలి మరియు పాత ప్రపంచము, దేనినైతే రౌరవ నరకము అని అంటారో, దానిని మర్చిపోవాలి కూడా మరియు తప్పకుండా వదిలేయాలి కూడా. రౌరవ నరకాన్ని మరచి స్వర్గాన్ని స్మృతి చేయాలి. స్వయాన్ని ఆత్మగా భావిస్తూ తమ తండ్రిని స్మృతి చేయాలి. పాత ప్రపంచము బుద్ధి నుండి తొలగిపోవాలి. దాని కొరకు పురుషార్థము కావాలి. ఇది జన్మ-జన్మాంతరాల కర్మబంధనము. ఇది ఒక్క జన్మది కాదు, జన్మ-జన్మాంతరాల కర్మబంధనము. ఎన్ని పాపాలు ఎవరెవరితో చేసారో, వాటన్నింటినీ జన్మ తీసుకుని అనుభవించవలసి ఉంటుంది. ఈ కర్మబంధనము యొక్క ప్రపంచాన్ని మర్చిపోవాలి. ఇది ఛీ-ఛీ ప్రపంచము, ఇది పతిత శరీరము కదా, దీని నుండి మోహాన్ని తొలగించాలి. పేదవారి మోహము సహజముగానే తొలగిపోతుంది, షావుకారుల మోహము కష్టము మీద తొలగుతుంది. మేము స్వర్గములో సుఖవంతులుగా కూర్చున్నాము, పేదవారు దుఃఖితులుగా ఉన్నారు అని వారు భావిస్తారు. వాస్తవానికి మొత్తం భారత్ అంతా పేదలుగానే ఉన్నారు, అయితే అందులో కూడా పేదవారు ఎవరైతే ఉన్నారో వారు ఈ జ్ఞానాన్ని వెంటనే స్వీకరిస్తారు. వారి కొరకే తండ్రి వస్తారు. పేదవారికి ఎక్కువ వారసత్వము లభిస్తుంది. అన్ని సెంటర్లలోనూ చూడండి, షావుకారులు కష్టం మీద నిలువగలుగుతారు. స్త్రీలు కూడా పేద ఇంటి వారే వస్తారు. ధనవంతులకైతే తమ పతి నుండి సుఖము లభిస్తుంది, అందుకే వారి నుండి బుద్ధియోగము తెగదు. పేదవారే చాలావరకు జ్ఞానాన్ని తీసుకుంటారు. తండ్రి పేదలపాలిటి పెన్నిధి. ఆ తండ్రిని అందరూ తలచుకుంటారు. కానీ డ్రామానుసారంగా భక్తులకు భగవంతుని గురించి తెలియదు. భగవంతుడు భక్తుల రక్షకుడు. భక్తి ఫలాన్ని ఇచ్చేవారు, సద్గతిదాత ఒక్క తండ్రే. పిల్లలైన మీరు తండ్రి ద్వారా ఇప్పుడు జ్ఞాన విషయాలను వింటున్నారు. ఏ పిల్లల బుద్ధి అయితే విశాలముగా ఉందో, ఎవరి మోహము అయితే తొలగిపోయిందో, ఆ పిల్లల బుద్ధిలోనే ఈ జ్ఞానం కూర్చుంటుంది. ఎవరి బుద్ధిలోనైతే నా పతి, నా ధనము మొదలైనవి ఉంటాయో, వారు ఉన్నత పదవిని పొందలేరు. ఎవరైతే రచయిత మరియు రచన యొక్క పరిచయాన్ని ఇస్తారో, వారే పదవిని పొందుతారు. తండ్రిని గుర్తించకుండా వారసత్వము ఎలా లభించగలదు? ప్రియుడిని కేవలం ప్రియుడు అని అన్నంత మాత్రాన లాభం ఏమీ ఉండదు. అతని గురించి తెలుసుకోకుండా, అతడిని గుర్తించకుండా ప్రియునితో నిశ్చితార్థము ఎలా జరుగగలదు? కన్యకు నిశ్చితార్థము జరిగేటప్పుడు, ఆమెకు అతని చిత్రము మొదలైనవి చూపిస్తారు. ఇతను ఫలానావారి కొడుకు, ఇతను ఈ వృత్తిలో ఉన్నాడు అని చెప్తారు. పూర్వము అలా చూపించేవారు కాదు, అలాగే వివాహం చేసేసేవారు. ఎంతైనా అతను చేసే వృత్తి గురించి అయితే చెప్తారు కదా. ఇక్కడ కొంతమంది పిల్లలకు తమ తండ్రి గురించి లేక ప్రియుని గురించి తెలియనే తెలియకపోతే, ఇక నిశ్చితార్థము ఎలా జరుగగలదు? నంబరువారుగా ఉన్నారు. ఎంతోమంది నిశ్చితార్థము పరిపక్వముగా లేదు. వారు పారలౌకిక ప్రియుడిని స్మృతి చేయకుండా, లౌకిక ప్రియుడిని, లౌకిక సంబంధీకులు మొదలైనవారిని స్మృతి చేస్తూ ఉన్నట్లయితే అది అపరిపక్వమైన నిశ్చితార్థమే. అటువంటివారిని సవతి పిల్లలు అని అంటారు. పరిపక్వమైనవారిని స్వంత పిల్లలు అని అంటారు. స్వంత పిల్లలు చాలా కొద్దిమందే ఉన్నారు. భట్టీలో ఎంతమంది ఉండేవారు, వారిలో నుండి ఎంతమంది అపరిపక్వమైనవారు వెలువడ్డారు. తమ ప్రియుడిని గుర్తించనే గుర్తించరు. ఏ విధంగా పాదరసం చేతిలో నిలువనే నిలువదు కదా, అలాగే స్మృతి కూడా అంత కష్టమైనది. ఘడియ-ఘడియ మర్చిపోతారు. 25-30 సంవత్సరాల వారు కూడా పూర్తిగా స్మృతి చేయలేరు. పారలౌకిక ప్రియుడు

స్వర్గములోని 21 జన్మల కొరకు మహారాజు-మహారాణిగా తయారుచేస్తారని మీకు తెలుసు. వారు సృష్టి ఆదిమధ్యాంతాలు తెలిసినవారు. ప్రేయసులకు ఎంతగానో అర్థం చేయిస్తారు, అయినా బుద్ధిలో కూర్చోదు. బుద్ధి పాత ప్రపంచ బంధనాలలో భ్రమిస్తూ ఉంటుంది. నేను బంధనములో ఉన్నాను - అని అర్థం చేసుకోరు. సంబంధము ఒక్కరితోనే కావాలి, మిగిలినవన్నీ బంధనాలే. ఒక్కరితోనే సంబంధాన్ని పెట్టుకోండి, వారే మీకు సృష్టి ఆదిమధ్యాంతాల శిక్షణను ఇస్తారు అని పిల్లలకు అర్థం చేయించడం జరిగింది.

అర్ధకల్పం జ్ఞాన కాండము, అర్ధకల్పం భక్తి కాండము అని మీకు తెలుసు. జ్ఞాన కాండములోనైతే 21 జన్మల వారసత్వము లభిస్తుంది. అక్కడ సతోప్రధానముగా ఉంటారు, ఆ తర్వాత సతోప్రధానము నుండి కిందకు సతోలోకి, ఆ తర్వాత సతో నుండి పడిపోయి రజోలోకి రావలసి ఉంటుంది. ఎప్పుడైతే సతో పూర్తి అవుతుందో, అప్పుడు జ్ఞాన కాండము పూర్తి అయిపోతుంది. ద్వాపరము నుండి భక్తి ప్రారంభమవుతుంది. అందులో కూడా మొదట సతోప్రధాన భక్తి ఉంటుంది. ఆ తర్వాత భక్తి కూడా సతో-రజో-తమోలలోకి వస్తుంది. వ్యభిచారిగా అవ్వడంతో భక్తి ఇక దిగజారుతూ ఉంటుంది. ఇప్పుడు ఈ విషయాలను తెలుసుకోవడం మరియు ఎవరికైనా అర్థం చేయించడం చాలా సహజము. పిల్లలైన మీరు రౌరవ నరకముతో సంబంధాన్ని తెంచి ఒక్కరితో జోడించాలి. ఒక్క తండ్రితో సంబంధాన్ని పెట్టుకునే అభ్యాసము చేయండి. తండ్రిని స్మృతి చేయడం ద్వారానే వికర్మలు వినాశనమవుతాయి. పేదవారు బాగా కష్టపడతారు. కావున బలిహారము పేదవారిదే. తండ్రి కూడా పేదవారిపై బలిహారమవుతారు. ప్రారంభములో ఎంతమంది గోపులు ఉండేవారు, ఎంతమంది మాతలు ఉండేవారు! ఎంతమంది సమాప్తమైపోయారు, కొద్దిమంది మాత్రమే మిగిలి ఉన్నారు. మాతలు కూడా కొద్దిమందే మిగిలి ఉన్నారు. అయితే, కొందరు షావుకారుల ఇంటివారు కూడా ఉండిపోయారు. ఉదాహరణకు క్వీన్ మదర్, దేవి మొదలైనవారు ఉండిపోయారు. ఇప్పుడు మీరు అర్థం చేయించాల్సిన ముఖ్యమైన విషయము ఏమిటంటే - ఏ భగవంతుడినైతే అందరూ తలచుకుంటారో వారి పరిచయము ఏమిటి? పతిత-పావనుడైన తండ్రి ఎవరైతే రాజయోగాన్ని నేర్పించి నరుని నుండి నారాయణునిగా తయారుచేస్తారో, వారిని తెలుసుకోకపోతే మీరు పాపాలు చేస్తూనే ఉంటారు, తండ్రిని నిందిస్తూనే ఉంటారు. సమ్మేళనాలు అయితే ఎన్నో జరుగుతూ ఉంటాయి. అక్కడ అర్థం చేయించేవారు చాలా చురుకైనవారై ఉండాలి. వారికి ఇలా అర్థం చేయించండి - మీరు వేదాల మహిమను అర్థం చేసుకున్నారు కానీ దీని వలన లాభమేమీ ఉండదు, లాభమైతే ఒక్క తండ్రి ద్వారానే కలుగుతుంది, వారి గురించి మాకు తెలుసు, మీకు తెలియదు, మీరు వచ్చినట్లయితే మేము మీకు అర్థం చేయిస్తాము. తండ్రిని గుర్తించకుండా వారసత్వము ఎలా లభిస్తుంది? తండ్రి వారసత్వము ముక్తి-జీవన్ముక్తి, గతి-సద్గతి. ఈ పదాలను వినిపించేది తండ్రే. పిల్లలైన మీరు గుర్తుంచుకోవాలి. ఇంకే విషయాల వలన లాభము లేదు. తండ్రి గురించి మరియు రచన యొక్క ఆదిమధ్యాంతాల గురించి తెలుసుకోవాలి. అందులోనూ అర్ధకల్పం భక్తి కాండము ఉంటుంది, అర్ధకల్పం సద్గతి, జ్ఞాన కాండము ఉంటుంది. సమ్మేళనాలను చేస్తారు కానీ వారు స్వయమే తికమకలో ఉన్నారు. ఏమీ అర్థం చేసుకోరు. మీరు అందరికీ తండ్రి పరిచయాన్ని ఇవ్వాలి. ఎప్పుడైతే ఎంతోమందికి పరిచయం లభిస్తుందో, అప్పుడు - ఇది అద్భుతము, వీరు మొత్తం సృష్టి యొక్క ఆదిమధ్యాంత రహస్యాన్ని చిత్రాల సహితముగా తెలియజేస్తున్నారు అని అంటారు. మాతలకు ఎంతో నషా ఉండాలి. పురుషులు సహాయం చేయడానికి సిద్ధంగా ఉన్నారు. డైరెక్షన్లు తండ్రి ఇస్తారు. చేయవలసింది కన్యలు, మాతలు. ఈ రోజుల్లో కన్యలు-మాతల మహిమ ఎక్కువగా ఉంది. గవర్నరు, ప్రైమ్ మినిస్టరుగా కూడా మాతలు అవుతున్నారు. ఒకవైపు ఆ మాతలు ఉన్నారు, ఇంకొకవైపు పాండవుల మాతలైన మీరు ఉన్నారు. వారు బాగా పైకి ఎగురుతున్నారు ఎందుకంటే ఇది వారి రాజ్యము. మీకైతే మూడడుగుల భూమి కూడా లభించదు.

తండ్రి పిల్లలైన మీకు అనేక రహస్యాలను అర్థం చేయిస్తూ ఉంటారు. ఇప్పుడు మీరు స్వర్గ వారసత్వాన్ని పొందుతారు. ప్రియుడు మిమ్మల్ని అలంకరిస్తారు, మహారాణిగా చేస్తారు. ఇటువంటి ప్రియుడితో బుద్ధియోగాన్ని ఉంచకపోవడము, ఇది చాలా పెద్ద పొరపాటు. పిల్లలకైతే ఎంతో అర్థం చేయిస్తారు. మీరు కేవలం జ్ఞానం మరియు భక్తి యొక్క వ్యత్యాసాన్ని తెలియజేయండి. దుఃఖములో అందరూ స్మరిస్తారు, సుఖములో ఎవరూ స్మరించరు - అని భారత్ లోనే అంటూ ఉంటారు. సుఖములో ఎందుకు తలచుకుంటారు? ఇప్పుడు ఆ కొత్త ప్రపంచము స్థాపన అవుతోంది. కానీ సుఖ వారసత్వాన్ని కూడా పూర్తిగా తీసుకోవాలి. ప్రతి ఒక్కరూ ఎంత యోగ్యులుగా ఉన్నారు అన్నది మాత, పితలకు తెలుసు. మృత్యువు ఎప్పుడైతే సమీపముగా వస్తుందో అప్పుడు - నీవు పురుషార్థము పూర్తిగా చేయలేదు, అందుకే నీ పరిస్థితి ఇలా అయ్యింది అని చెప్తారు. మీరు ఏ రకమైన ప్రజలుగా అవుతారు, ఏ రకమైన నౌకర్లుగా అవుతారు, ఇవన్నీ కూడా తెలియజేస్తారు. అచ్చా!

చాలామంది పిల్లలు - ఈ రోజు మేము మురళిని చాలా బాగా వినిపించాము అని భావిస్తారు. కానీ అలా కాదు. శివబాబా వచ్చి సహాయం చేస్తారు. మీ అహంకారము ఉండకూడదు. మీరు ఏదైతే వినిపిస్తారో, దానిని మీకు తండ్రే నేర్పిస్తారు. తండ్రి లేకపోతే మీ మురళి ఎక్కడిది? మురళీధరుని పిల్లలు మురళీధరులుగా అవ్వాలి, లేకపోతే ఉన్నత పదవిని పొందలేరు. ఏదో ఒక లాభమైతే కలుగుతుంది, ఎవరైనా సెంటరు తెరుస్తే వారికి ఎన్నో ఆశీర్వాదాలు లభిస్తాయి. ఇంత సమయం చదువుకున్నారు కావున మీకు మీరు సేవ చేసి సెంటరు తయారుచేయాలి. స్వయం నేర్చుకున్నప్పుడు మరి ఇతరులకు నేర్పించలేరా? బ్రహ్మాకుమారీ కావాలి అని అడుగుతున్నారంటే, బహుశా వీరిలో అంతటి జ్ఞానం లేదేమోనని బాబాకు అర్థమవుతుంది. మరి వారు ఇక్కడకు వచ్చి ఏమి చేస్తున్నట్లు? మేఘాలు వచ్చి, రిఫ్రెష్ అయి వెళ్ళాలి, వర్షము కురిపించాలి అని బాబా అర్థం చేయిస్తారు. లేకపోతే పదవిని ఎలా పొందుతారు? మమ్మా, బాబా అని అంటున్నారంటే మరి వారి సింహాసనాన్ని పట్టుకొని చూపించండి. మేము ఇచ్చాము అన్న అహంకారము కూడా ఎవ్వరికీ రాకూడదు. మీరు ఏమీ ఇవ్వకండి, అప్పుడు బాబా మీకు గవ్వలకు బదులుగా వజ్రాలను ఇవ్వడం నుండి కూడా ముక్తులైపోతారు. అచ్చా!

మధురాతి-మధురమైన సికీలధే పిల్లలకు మాత-పిత బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. ఒక్కరితో సర్వ సంబంధాలను ఉంచి, బుద్ధియోగాన్ని అనేక బంధనాల నుండి తొలగించాలి. ఒక్కరితోనే పక్కా నిశ్చితార్థము చేసుకోవాలి. బుద్ధియోగాన్ని భ్రమింపజేయకూడదు.

2. తండ్రి సమానంగా మురళీధరులుగా అవ్వాలి, నేను మురళీని బాగా వినిపించాను అన్న ఈ అహంకారములోకి రాకూడదు. మేఘాలు నింపుకొని వర్షించాలి. చదువుకున్నారు కావున సెంటరును తయారుచేయాలి.

వరదానము:- తండ్రిని ఎదురుగా ఉంచుకొని ఈర్ష్య రూపీ పాపం నుండి సురక్షితంగా ఉండే విశేష ఆత్మా భవ

బ్రాహ్మణ ఆత్మలు సమానమైనవారు అయిన కారణంగా ఈర్ష్య ఉత్పన్నమవుతుంది, ఈ ఈర్ష్య కారణంగా సంస్కారాల ఘర్షణ జరుగుతుంది. కానీ ఈ విషయంలో విశేషంగా ఆలోచించండి - ఒకవేళ మీ సమానమైనవారు ఏదైనా విశేష కార్యానికి నిమిత్తమయ్యారంటే, వారిని నిమిత్తంగా చేసినవారు ఎవరు! తండ్రిని ఎదురుగా తెచ్చుకున్నట్లయితే ఈర్ష్య రూపీ మాయ పారిపోతుంది. ఒకవేళ ఎవరి విషయమైనా మీకు మంచిగా అనిపించకపోతే శుభభావనతో పైవారికి తెలియజేయండి, అంతేకానీ ఈర్ష్యకు వశమై కాదు. పరస్పరంలో పోటీ పడండే కానీ ఈర్ష్య పడకండి, అప్పుడు విశేష ఆత్మగా అవుతారు.

స్లోగన్:- తండ్రిని మీ సహచరునిగా చేసుకొని మాయ ఆటలను సాక్షీగా అయి చూస్తూ వెళ్ళండి.

మాతేశ్వరిగారి మధుర మహావాక్యాలు:-

మన అసలైన లక్ష్యము ఏమిటి?

మొట్టమొదటగా మన అసలైన లక్ష్యము ఏమిటి అన్నది తెలుసుకోవటము తప్పనిసరి. అది కూడా మంచి రీతిలో బుద్ధిలో ధారణ చెయ్యాలి, అప్పుడే పూర్తిగా ఆ లక్ష్యముపై ఉపస్థితులవ్వగలరు. మన అసలైన లక్ష్యము - నేను ఆత్మను, ఆ పరమాత్మ సంతానాన్ని. వాస్తవానికి నేను కర్మాతీతుడను, ఆ తర్వాత నన్ను నేను మర్చిపోవటంతో కర్మబంధనములోకి వచ్చాను, ఇప్పుడు మళ్ళీ అది గుర్తు రావటంతో, ఈ ఈశ్వరీయ యోగములో ఉండటంతో, నేను చేసిన వికర్మలను వినాశనము చేసుకుంటున్నాను. కనుక, నేను ఆత్మను పరమాత్మ సంతానాన్ని అన్నది మన లక్ష్యము. ఇకపోతే, ఎవరైనా స్వయాన్ని - నేనే దేవత అని భావించి, ఆ లక్ష్యములో స్థితులై ఉన్నట్లయితే పరమాత్మ శక్తి ఏదైతే ఉందో అది లభించదు, అంతేకాక మీ వికర్మలు కూడా వినాశనమవ్వవు. ఇప్పుడు మనకైతే ఈ జ్ఞానం పూర్తిగా ఉంది - ఆత్మనైన నేను పరమాత్మ సంతానాన్ని, కర్మాతీతమై భవిష్యత్తులోకి వెళ్ళి జీవన్ముక్తి దేవీ-దేవతా పదవిని పొందుతాను అని, ఈ లక్ష్యములో ఉండటం వలన ఆ శక్తి లభిస్తుంది. మాకు సుఖము, శాంతి, పవిత్రత కావాలి అని ఇప్పుడు మనుష్యులు ఏదైతే కోరుకుంటున్నారో, అది పూర్తి యోగము ఉన్నప్పుడే ప్రాప్తిస్తుంది. ఇకపోతే దేవతా

పదవైతే తమ భవిష్య ప్రారబ్ధము. తమ పురుషార్థము వేరు మరియు తమ ప్రారబ్ధము కూడా వేరు. అలాగే ఈ లక్ష్యము కూడా వేరు. నేను పవిత్ర ఆత్మను, చివరికి పరమాత్మగా అయిపోతాను అన్న ఈ లక్ష్యములో ఉండకూడదు, అలా కాదు. మనము పరమాత్మతో యోగాన్ని జోడించి పవిత్ర ఆత్మగా అవ్వాలి, అంతేకానీ ఆత్మ ఏమీ పరమాత్మగా అవ్వదు.

ఈ అవినాశీ జ్ఞానానికి అనేక పేర్లు పెట్టబడి ఉన్నాయి

ఈ అవినాశీ ఈశ్వరీయ జ్ఞానానికి అనేక పేర్లు పెట్టబడి ఉన్నాయి. కొందరు ఈ జ్ఞానాన్ని అమృతమని కూడా అంటారు, కొందరు జ్ఞానాన్ని అంజనమని కూడా అంటారు. గురునానక్ - జ్ఞాన అంజనాన్ని గురువు ఇచ్చారు అని అన్నారు. కొందరు జ్ఞాన వర్షము అని కూడా అన్నారు ఎందుకంటే ఈ జ్ఞానం ద్వారానే మొత్తము సృష్టి సస్యశ్యామలంగా అవుతుంది. తమోప్రధాన మనుష్యులు ఎవరైతే ఉన్నారో వారు సతోగుణీ మనుష్యులుగా అవుతారు మరియు జ్ఞాన అంజనము ద్వారా అంధకారము తొలగిపోతుంది. ఈ జ్ఞానాన్నే అమృతమని కూడా అంటారు, దీని ద్వారా మనుష్యులెవరైతే పంచ వికారాలనే అగ్నిలో కాలిపోతున్నారో వారు చల్లబడతారు. చూడండి, గీతలో పరమాత్మ- కామేషు, క్రోధేషు అని స్పష్టంగా చెప్పారు. అందులో కూడా మొట్టమొదట ముఖ్యమైనది కామము, ఇదే పంచ వికారాలకు ముఖ్యమైన బీజము. ఈ బీజము ఉండటం వలన దాని నుండి క్రోధము, లోభము, మోహము, అహంకారము మొదలైనవాటితో కూడుకున్న వృక్షము వెలువడుతుంది, దాని వలన మనుష్యుల బుద్ధి భ్రష్టమవుతుంది. ఇప్పుడు ఆ బుద్ధిలోనే జ్ఞాన ధారణ జరుగుతుంది. ఎప్పుడైతే జ్ఞాన ధారణ బుద్ధిలో పూర్తిగా జరుగుతుందో, అప్పుడే వికారాల బీజము అంతమవుతుంది. మనుష్యులు మర్యాదలలో ఉండండి అని అంటారే కానీ అసలైన మర్యాద ఏమిటి? ఆ మర్యాద అయితే ఈ రోజుల్లో లేనే లేదు. ఎక్కడ ఆ సత్యయుగ, త్రేతాయుగ దేవీ-దేవతల మర్యాద, వారు గృహస్థములో ఉంటూ నిర్వికారీ ప్రవృత్తిలో ఉండేవారు. ఇప్పుడు ఆ సత్యమైన మర్యాద ఎక్కడుంది? ఈ రోజుల్లోనైతే విరుద్ధమైన వికారీ మర్యాదను పాటిస్తున్నారు, మర్యాదలలో నడవండి అని ఒకరికొకరు ఊరికే అలా నేర్పించుకుంటున్నారు. మనుష్యుల మొదటి బాధ్యత ఏమిటి అన్నది ఎవరికీ తెలియదు. మర్యాదలలో ఉండండి అని ఊరికే అలా ప్రచారము చేస్తారు, కానీ మనుష్యుల మొదటి మర్యాద ఏమిటి అన్నది కూడా తెలియదు. మనుష్యుల మొదటి మర్యాద - నిర్వికారిగా అవ్వటము. ఒకవేళ ఎవరినైనా - మీరు ఈ మర్యాదలో ఉంటున్నారా అని అడిగినట్లయితే, ఈ రోజుల్లో ఈ కలియుగీ సృష్టిలో నిర్వికారిగా ఉండే ధైర్యము లేదు అని సమాధానమిస్తారు. ఇప్పుడు మర్యాదలలో ఉండండి, నిర్వికారులుగా అవ్వండి అని ఊరికే నోటి ద్వారా చెప్పడం వలన ఎవరూ నిర్వికారులుగా అవ్వలేరు. నిర్వికారులుగా అయ్యేందుకు మొదట ఈ జ్ఞాన ఖడ్గం ద్వారా ఈ పంచ వికారాల బీజాన్ని అంతము చెయ్యాలి, అప్పుడు వికర్మలు భస్మం అవ్వగలవు. అచ్ఛా. ఓం శాంతి.